క్లుప్తంగా

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్‌క్రిష్ణ

పాలసముద్రం: మండలంలోని గర్భిణులు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవడంతోపాటు పౌష్టికాహారం కూడా తీసుకోవాలని వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ కోరారు. బుధవారం స్థానిక పీహెసీలో 35 మంది గర్భిణులు, 14మంది బాలింతలకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆయన మాట్లాడా రు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పండ్లరసాలు, మజ్జిగ, నీళ్లు ఎక్కు వగా తీసుకోవాలన్నారు. ప్రసవ సమయం సమీపించే వరకు గర్భిణులు ఆశా కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. వరకు ఆశా కార్యకర్తలు అందు బాటులో ఉండాని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, సూపరవైజర్లు సుశీల, మురళి, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనకు గోపిరాయల్ రాజీనామా



గోపిరాయల్

పుత్తూరు: పట్టణానికి చెందిన పి.గోపిరాయల్ జనసేన పార్టీకి, క్రియాశీలక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌కు పోస్ట్ ద్వారా పంపించినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

ముందస్తు పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

నగరి : ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధిత మున్సిపల్ ఇంటి పన్ను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ ఇస్తామని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ అవకాశం లభిస్తుందన్నారు. సెలవుల్లోనూ మున్సిపల్ కార్యాలయం వద్ద కౌంటర్లు ఏర్పాటుచేసి ఉంటామని పన్ను చెల్లించవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా పన్ను చెల్లించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పాలసముద్రం: మండలంలోని తిరుమలరాజుపురంలో పేకాట ఆడుగున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఎస్‌ఐ భారతి తెలిపిన వివరాలు..తిరుమలరాజుపురం కొండ సమీపంలో పేకాట ఆడుతున్న రహస్య సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు చేశారు. పేకాట ఆడుతున్న కుమార్, రుద్రమూర్తి, వినాయకం, స్వామిదాస్, సీకే నాదన్, యోగానందం, కార్తికేయన్, అరెస్టు చేసి వారి నుంచి 15770 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

చలివేంద్రం ప్రారంభం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. నగరంలో ఎండల తీవ్రత పెరగడంతో, ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆస్పత్రి ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, రమేష్‌బాబు, గోవర్ధన్‌బాబి, సహదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.



నింద్రలో ప్రచారం చేస్తున్న మధుసూదన్ రెడ్డి



నింద్రలో ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రచార కార్యక్రమంలో ఆర్కే సెల్వమణి

మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం

నింద్ర: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు జగనన్నకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని జాతీయ ఉపాధి పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నగరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ బీసీ కాలనీలో బుధవారం 'మేము సిద్ధం - మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పథకాలు అమలు చేసిన నాయకుడు జగనన్నతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అలాంటి పథకాలు అమలు చేయాలంటే తిరిగి మనం జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి, నగరి నియోజకవర్గంలో రోజమ్మను గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుబా, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ సభ్యులు విజేష్, కో-ఆప్షన్ సభ్యులు అనిల్, జిల్లా పార్టీ కార్యదర్శి మేరి, మహేష్, సర్పంచ్ బాబురెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మునికృష్ణా రెడ్డి, నాయకులు శివలింగాఅచ్చారి, సంపత్, రాము, చార్లీ మండలంలోని నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి.. పథకాలు అందుకోండి

ఫ్యాను గుర్తుకు ఓటేయండి.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకోండి అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, ఎంపీపీ దీప అన్నారు. స్థానిక పంచాయతీలో బుధవారం 'మేము సిద్ధం-మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పథకాలు అమలు చేసిన నాయకుడు జగనన్నతోనే సాధ్యమని అన్నారు. తిరిగి రాష్ట్రంలో అలాంటి పథకాలు అమలు చేయాలంటే తిరిగి మనం జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. నగరి నియోజకవర్గంతో సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అందరూ కలిసి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుబా, దుర్గాదేవి, పార్టీ మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ సభ్యులు విజేష్, పార్టీ జిల్లా కార్యదర్శి మేరి, కో-ఆప్షన్ సభ్యులు అనిల్ సర్పంచ్ బాబురెడ్డి, నాయకులు వీరయ్య, శివయ్య, ధర్మారెడ్డి, సంపత్ కుమార్, మెతీలాల్, చార్లీ, శివలింగారెడ్డి, నామదేవరెడ్డి, గోవిందమ్మ, చంద్రబాబు, మహేష్, సుబ్రమణ్యంయాదవ్, రామచంద్రారెడ్డి, మండలంలోని నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదరిక నిర్మూలన జగనన్నకే సాధ్యం

పుత్తూరు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జగనన్నకే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ 11వ వార్డులో బుధవారం 'మేము సిద్ధం. మాబూత్ సిద్ధం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరుగుతూ సీఎం జగనన్న నేతృత్వంలో మంత్రి ఆర్కే రోజా అందించిన సంక్షేమ ఫలాలు పుత్తూరులో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న సీఎం అయిన తర్వాత మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పేద, మధ్య తరగతి కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు స్కాముల పేరిట ప్రజాధనాన్ని దోచేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన జగనన్న రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఏనాడు కుంటిసాకులు చెప్పకుండా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారని తెలిపారు. ఇదే చంద్రబాబుకు, జగనన్నకు ఉన్న తేడా అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి స్కాముల బాబును రాష్ట్రం నుంచి తరిమికొట్టి, సంక్షేమం, అభివృద్ధి అంటూ పరితపిస్తున్న జగనన్నను నిండు మనసుతో ఆదరించాలని కోరారు. ఫ్యాను గుర్తుపై ఓటేసి మీ ఇంటి ఆడపడుచు రోజమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్ డి.జయప్రకాష్, కౌన్సిలర్లు బాలాజీ, ఏకాంబరం, వైఎస్సార్‌సీపీ నాయకులు గజేంద్రనాయుడు, గంగయ్య, తాతయ్య, గురవయ్య, లారీమోహన్, మనోహర్‌రెడ్డి, ప్రసాద్, సుదర్శన్, తిరునావకరసు, గోపి, రవిశేఖర్‌వర్మ, కడియాలనాయుడు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వమే మళ్లీ గెలవాలి

నగరి : పేదలకోసం పాటుపడే ప్రభుత్వమే మళ్లీ గెలవాలని రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి అన్నారు. మండలంలోని బీరకుప్పం పంచాయతీలో బుధవారం ఆమె ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి అభివృద్ధిని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధి కరకంతాపురం, వారియార్ స్ట్రీట్, ఇందిరమ్మ లేఅవుట్, కేవీపీఆర్ పేట, చెక్ పోస్టు, కీళపట్టులో 'మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాంతంలోనూ సిమెంటు రోడ్లు వేయించామన్నారు. కల్వర్టులు నిర్మించామన్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలు పరిష్కరించామని చెప్పారు. నేత కార్మికులను అన్ని విధాలుగానూ ఆదుకున్నామన్నారు. ప్రజల సమస్యలపై తక్షణం స్పందించే పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమే అన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటువేసి పేదల ప్రభుత్వాన్ని గెలిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షులు బీఆర్వీ అయ్యప్పన్, కౌన్సిలర్లు చినపావ, మురుగ, ఎల్లప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



ఆలవకొండ మసీదులో రంజాన్ ప్రార్థనల్లో ముస్లింలు

గంగాధరనెల్లూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం తూగుండ్రం పంచాయతీ ఆలవకొండలో, బాలగంగనపల్లెలో, అబ్బాస్‌నగర్ కాలనీలోని మసీదుల్లో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

ఇఫ్తార్ విందులో ఎంపీపీ లత

కార్వేటినగరం: మండలంలో కృష్ణాపురంలోని మసీదు ఆవరణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ధనశేఖర్ వర్మ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ లత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముస్లిం, మైనారిటీల అభ్యున్నతికి పాటు పడిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకోవాలని, అధికారం కోసం పొత్తులతో ఎన్నికల్లోకి వస్తున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజి, పార్టీ మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, పలువురు నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

వడగాలులపై అప్రమత్తం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రవిరాజు

కార్వేటినగరం: వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాలులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు కోరారు. బుధవారం ఈదువారిపల్లె సబ్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వారం రోజులుగా ఉష్ణోగ్రత మరింత పెరిగిందని, వృద్ధులు, చంటి పిల్లలు, గర్భవతులు, బాలింతలు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు, ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ పనుల నుంచి ఇంటికి చేరుకున్న వారు ఓఆర్‌ఎస్, మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలను తీసుకోవాలని సూచించారు. విరేచనాలతో కూడిన వాంతులు వచ్చిన పక్షంలో వడదెబ్బ లక్షణాలుగా గుర్తించి వారిని సమీప ప్రభుత్వాస్పత్రికి తరలించాలన్నారు. వైద్య సిబ్బంది వడదెబ్బపై గ్రామీణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

కలకాలం వీడని స్నేహబంధం

కార్వేటినగరం: భూమిపై ఉన్నంత వరకు వీడని స్నేహానికి చిహ్నంగా మండల వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ శ్రీరాములు నాయుడు, పార్టీ రాష్ట ముస్లిం మైనారిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సుభాన్‌ఖాన్ మెలిగారు. భౌతికంగా వారు లేకపోయినా వారి పిల్లలు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హమీద్‌ఖాన్ శ్రీరాములునాయుడు పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం ముస్లిం కాలనీలో పేదలకు ట్రస్టు ద్వారా 400 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. హమీద్‌ఖాన్, బాలాజీ మాట్లాడారు. తరతరాలుగా తమ కుటుంబాలు కార్వేటినగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాయని, అదే బాటలో తామూ పయనిస్తున్నట్టు చెప్పారు. పేద ముస్లింలకు అండగా నిలుస్తున్నామని తాము చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలి, పయణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంపిణీకి సిద్ధం చేసిన నిత్యావసర సరుకులు

ముస్లింలు నియమావళిని పాటించండి

పూతలపట్టు: నియోజకవర్గంలోని ముస్లింలు ఎన్నికల నియమావళిని పాటించాలని ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్డీఓ) చిన్నయ్య మాట్లాడుతూ గురువారం రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందులో రాజకీయ నాయకుల ప్రసంగాలు చట్ట విరుద్ధమని తెలిపారు. పండుగలో రాజకీయ వ్యాఖ్యలు, బహుమతులు ప్రదానం చేయడం నేరమని తెలియజేశారు. అటువంటి కార్యక్రమాలు నిర్వహించే సిబ్బంది ముందుగానే ఆర్వో నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు.

జగన్ పాలన..సంక్షేమానికి చిరునామా

- సేవ చేసే భాగ్యం కల్పించండి
- సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి
- గంగాధర్ నెల్లూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

గంగాధర నెల్లూరు: ''ప్రజాసేవకే నా జీవితం అంకితం..మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి..రాబోవు ఎన్నికల్లో గెలిపించండి.. సంక్షేమానికి చిరునామాగా మారిన జగనన్న పాలనను మళ్లీ తెచ్చుకుందాం.'' అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని పెద్దకాలువ, వెజ్జుపల్లె సుందర రాజపురం, చెర్లోపల్లె, పెద్దకాలువ, బందార్లపల్లె, దామర గుంట గ్రామాలలో తన తండ్రి, డిప్యూటీ సీఎం నారాయణస్వామితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో వారికి ప్రజలు వారికి కర్పూర హారతులు, గజమాలలు, బాణసంచా మోతతో ఘనస్వాగతం పలికారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేసిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మోసకారి చంద్రబాబు

మోసకారి చంద్రబాబు మాయమాటలు నమ్మి ప్రజలు తమ జీవితాలను నాశనం చేసుకోరాదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కోరారు. సింగిల్‌గా పోటీచేసే ధైర్యం లేక చంద్రబాబు, జనసేన, బీజేపీతో జతకట్టి ఎన్నికలకు వచ్చారని, సార్వత్రిక ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని అభ్యర్థించారు. సంక్షేమ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మునిరాజారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వేల్కూరు బాబు రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాయనిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పెద్దకాలవ సర్పంచ్ ఏకాంబరం, వైస్ ఎంపీపీ హరిబాబు, పెద్ద కాలువ ఎంపీటీసీ దుర్వాసులు, ఎంపీటీసీ వెజ్జుపల్లి బాలసుబ్రమణ్యం రెడ్డి, పార్టీ యువ నాయకులు సందీప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రచారం

పాలసముద్రం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని ఆ పార్టీ మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ ఓటర్లను కోరారు. బుధవారం పాలసముద్రంలో పార్టీ కార్యకర్తలతో కలసి దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఎన్ని కల ప్రచారం చేశారు. పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల కు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అయ్యప్ప, సుబ్రమణ్యంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పోలయ్య, సుందరరాజు, ధనంజయన్, రవిరెడ్డి, కుట్టి, ప్రకాష్, చిన్నపయ్యన్, బాబు, చంద్రశేఖర్‌రాజు, వేణు, సుమన్, నరసింహన్, మనోహర్, గోపాల్, లోకిదాస్, నరసింహ నాయుడు, షణ్ముగరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

శ్రీరంగరాజపురం : మండలంలోని ముద్దుకుప్పం, నెలవాయి పంచాయతీలలో బుధవారం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మణి, ముద్దుకుప్పం సర్పంచ్ గిరిబాబు జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్రాలు అందజేసి ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు సిద్ధయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గురవారెడ్డి, నాయకులు శ్రీనయ్య, హరిప్రసాద్‌రెడ్డి, జనార్ధన్, భూపతిరెడ్డి, కుమార్, బాబు, వాసు, మునిరత్నం రెడ్డి, సుబ్బారెడ్డి, శేఖర్, మహేష్ పాల్గొన్నారు.





జీడీనెల్లూరు: కార్యకర్తలు నాయకులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎస్సార్‌పురం: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

శ్రీరంగరాజపురం : రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు పేదవారికి, పెత్తందారులకు మధ్యే జరుగుతాయని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు.మండలంలోని బుధవారం సాయంత్రం పుల్లూరు సచివాలయం పరిధి గ్రామాల్లో తన కుమార్తె, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అయిన చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, బీజేపీ అభ్యర్థులను రాష్ట్రంలో చిత్తు చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమికి ఓటు వేస్తే వినాశమేనని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సంక్షేమానికి చిరునామా అయితే చంద్రబాబు పాలన అవినీతికి చిరునామా అని అన్నారు. మీ ఇంటికి మేలు జరిగితేనే జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు ఏరోజు కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చిన పాపానపోలేదని గుర్తుచేశారు. జగనన్న ఇచ్చిన ప్రతిహామీనీ నెరవేర్చారని, అందుకే తాము ధైర్యం ప్రజల్లోకి వస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా కృపాలక్ష్మిని, ఎంపీగా రెడ్డెప్పను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ, చంద్రబాబు కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారని, ఆయన పాలనలో రాష్ట్రం కరువు కాటకాలతో విలవిలలాడిందని గుర్తు చేశారు. చంద్రబాబు జగనన్నను ఎదుర్కొనే ధైర్యం లేక కూటమితో కలసి వచ్చినా ప్రజల ఆశీర్వాదం జగనన్నకే మెండుగా ఉన్నాయన్నారు. తనను గెలిపించాలని కోరారు. అనంతరం పుల్లూరులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమములో పార్టీ మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ రమణ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, జెడ్పీటీసీ గురవారెడ్డి, నాయకులు హరిరెడ్డి, బాబు, యుగంధర్ రెడ్డి, వెంకటేష్, యోగానందం, ప్రమీల, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.













పాలసముద్రం: వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు, శ్రీరంగరాజపురం: ప్రచారం చేస్తున్న నాయకులు, స్టార్ క్యాంపెయినర్లుగా మారిన విద్యార్థులు, మహిళలు, జీడీనెల్లూరు: ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, డాన్స్ చేస్తున్న డిప్యూటీ సీఎం, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు,